విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 15, డిసెంబర్ 2022

ఎస్‌డిఆర్ కళాశాలకు 17మెడికల్ సీట్లు

విశాలాంధ్ర - నంద్యాల : ఎస్.డి.ఆర్ ఆకాంక్ష జూనియర్ కళాశాలకు 17

మెడికల్ సీట్లు రావడం అభినందనీయమని నంద్యాల ఎంపి శ్రీ పోచా బ్రహ్మానందరెడ్డి అన్నారు. 2022 నీట్ ఫలితాలలో ఎస్డిఆర్ కళాశాల విద్యార్థులు 17 మెడికల్ సీట్లను సాధించిన సందర్భంగా మంగళవారం కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అభినందన సభలో ఆయన మాట్లాడారు. మెడికల్ సీట్లు సాధించిన విద్యార్థులు తమ భవిష్యత్తును ఉజ్వలంగా తయారు చేసుకోవాలని, సమాజానికి సేవలందించాలని కోరారు. ఎస్డిఆర్ ఆకాంక్ష జూనియర్ కళాశాల ఛైర్మన్ కొండారెడ్డి మాట్లాడుతూ క్రమశిక్షణ, పట్టుదల, సమయపాలన వలన ఎక్కువ మందికి మెడికల్ సీట్లు సాధించే అవకాశం వచ్చిందన్నారు. తల్లిదండ్రుల ఆకాంక్షలకు అనుగుణంగా మా కాలేజీలో తగిన జాగ్రత్తలు తీసుకుని విద్యను అందిస్తున్నామన్నారు. మెడికల్ సీట్లు సాధించిన వారికి, వారి తల్లిదండ్రులకు కొండారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఓబుల్ రెడ్డి, కళాశాల అధినేత వెంకటరామిరెడ్డి, కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

నీటి సమస్య తీరకపోతే కలెక్టర్‌తో చర్చిస్తా

విశాలాంధ్ర - నంద్యాల : ప్రజల నుండి ముక్కుపిండి పన్నులు వసూలు చేస్తున్న అధికారులు ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించక పోగా పార్టీల రాద్ధాంతం చేస్తున్న వైనం నంద్యాల పట్టణంలోని 24వ వార్డులో వెలుగు చూసింది. గత కొంత కాలంగా ఈ వార్డుకు నీటి సరఫరా లేకుండా ప్రజలను మున్సిపల్

అధికారులు వేధిస్తున్నారంటూ ప్రజలు వాపోతున్నారు. నీటి సమస్యపై ఎన్ని సార్లు ప్రజలు అధికారులకు మొరపెట్టుకున్నా ఫలితం లేదు. ఇటీవల ఇదేమి కర్మ కార్యక్రమంలో భాగంగా ఆ ప్రాంత పర్యటనకు వెళ్ళిన మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డికి నీటి సమస్యపై ప్రజలు వివరించారు. స్పందించిన భూమా కమీషనర్ తో మాట్లాడి పరిస్థితి చక్క దిద్దారు. అయితే భూమా చొరవతో నీటి విడుదల ఎందుకు చెయ్యాలని అనుకున్నారో లేక అధికార పార్టీ నేతల వత్తిడి ఏమో కానీ టిడిపి వార్డుకు నీళ్ళు ఇవ్వమని ఓ ఉద్యోగి తేల్చి చెప్పారట. దీంతో ఆగ్రహించిన ప్రజలు సచివాలయానికి చేరుకోగా వారికి మద్దతుగా మాజీ ఎమ్మెల్యే భూమా ఆ ప్రాంతానికి చేరుకున్నారు. అధికారులను ప్రశ్నించారు. మున్సిపల్, విద్యుత్ అధికారులతో మాట్లాడారు. సమస్య తీర్చకపోగా టిడిపి వార్డుకు నీళు ్ళ ఇవ్వమని చెప్పడం ఏంటని అధికారులను నిలదీశారు. టిడిపి వార్డుల్లో పన్నులు కట్టించుకోరా అంటూ ప్రశ్నించారు. సమస్య సాధనకు జిల్లా కలెక్టర్ ని కలుస్తామని అవసరమైతే ప్రజలతో కలిసి ఆందోళన చేస్తామని ఈ సందర్భంగా భూమా హెచ్చరించారు. ఎట్టకేలకు నీటి విడుదలకు అధికారులు హామీ ఇవ్వడంతో ఆ వార్డుకు నాలుగు బోర్లు కూడా వేస్తామని చెప్పడంతో పరిస్థితి సద్దు మణిగింది.

ఫిర్యాదుదారులకు చట్టపరిధిలో సత్వర న్యాయం జరిగేలా చూడాలి

విశాలాంధ్ర - బేతంచెర్ల రూరల్ : జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి ఐపిఎస్ బుధవారం బేతంచర్ల పోలీస్‌స్టేషన్‌ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పోలీస్ స్టేషన్ ఆవరణ పరిశుభ్రంగా ఉంచుకోవాలని,స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల మర్యాదగా నడుచుకోవాలని,ఫిర్యాదుదారులకు చట్టపరిధిలో సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. పోలీస్‌స్టేషన్‌లోని రికార్డులను పరిశీలించారు. అలాగే పెండింగ్‌లో ఉన్న ప్రాపర్టీ అఫెన్స్ కేసుల దస్త్రాలను పరిశీలించి త్వరగా రికవరీ చేసి సంభందిత ఫిర్యాదిదారులకు అందించాలన్నారు. నాటుసారా,అక్రమ మద్యం,ఇసుక అక్రమ రవాణా, అరికట్టాలని, క్రైమ్ అగెనెస్ట్ ఉమన్ కేసులకు సంబంధించి ఏమైనా ఫిర్యాదులు వచ్చిన యెడల సత్వరమే స్పందించాలన్నారు. మహిళల భద్రతకు పోలీస్ శాఖ ప్రత్యేకంగా రూపొందించిన 'దిశ' యాప్ పై అవగాహన కల్పించి డౌన్లోడ్ చేసుకోవడంతో పాటు రిజిస్టర్డ్ యూజర్ గా

నమోదు చేసుకునేలా వారిలో చైతన్యం తీసుకువచ్చేందుకు కృషి చేయాలని,పోలీస్ స్టేషన్ లో వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలను పరిశీలించి సంబంధిత అధికారుల అనుమతి తీసుకొని త్వరగా డిస్పోజల్ చేయాలన్నారు. బేతంచర్ల స్టేషన్ పరిధిలో నైట్ బీట్ మరియు బ్లూకోట్ పై ప్రత్యేక శ్రద్ధ ఉంచాలని,రాత్రి వేళలో గస్తీ నిర్వహించి ఎలాంటి దొంగతనాలు జరగకుండా చూసుకోవా లని,రోడ్డు ప్రమాదాల నియంత్రణ కు చర్యలు తీసుకోవాలని, ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రదేశాలను గుర్తించి ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని,పట్టణంలో వాహనదారులకు,ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని,సైబర్ నేరాలు ప్రస్తుత కాలంలో విస్తృతంగా జరుగుతున్న నేపథ్యంలో సైబర్ నేరాలపై ప్రత్యేక దృష్టి ఉంచాలని,ఫిర్యాదుదారులు ఫిర్యాదు చేసిన వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని సీఐ ప్రియతతమ్ రెడ్డిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు ఎస్పీ సిసి ఫయాజ్ బాష,ఏఎస్సై లింగమయ్య,కానిస్టేబుల్స్, పాల్గొన్నారు.

జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థులు

విశాలాంధ్ర - డోన్ : నంద్యాల జిల్లా గోవిందపల్లె గ్రామంలో ఈ నెల 11న

జరిగిన జాతీయ స్థాయి ఎంపికలో జంప్ రోప్ క్రీడలో శ్రీ సుధ స్కూల్ విద్యార్థులు టి.శరత్, డి. మహమ్మద్ అశ్రఫ్, యం.మని సాగర్, సి.శశిధర్ సాయి రాజ్, యు. వికాస్ ఎంపికయ్యారు. బుధవారం శ్రీ సుధ స్కూల్ డైరక్టర్ శ్రీ సుదర్శన్, కరస్పాండెంట్ శ్రీ వేణు గోపాల్, డైరెక్టర్లు శ్రీ సుధాకర్ గుప్త,శ్రీ సూర్య నారాయణలు విద్యార్థులను మరియు వ్యాయామ ఉపాధ్యాయలు నాగరాజు,రంగ స్వామి,హరి లను అభినందిచారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ . చంద్ర శేఖర్, ఉపాధ్యాయులు రంగ స్వామి,ఈశ్వరయ్య,సలాం, కిశోర్ పాల్గొన్నారు.

గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే

విశాలాంధ్ర- ఆత్మకూరు టౌన్ : నవరత్న సంక్షేమ పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని 2,22, 23 వార్డులో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఎమ్మెల్యే శిల్పాకు పూలమాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజల అభివృద్ధి కోసం నవరత్న సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి దేశంలోనే రాష్ట్రాన్ని ముందడుగులో ఉంచారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మారుబోతుల విజయ్‌కుమార్ కౌన్సిలర్, మున్సిపల్ ఛైర్మన్ డాక్టర్ మారుఫ్ ఆసియా, కో ఆప్షన్ సభ్యులు రషీద్, వైస్ ఛైర్మన్ రాజగోపాల్, కౌన్సిలర్లు పార్వతి, శంకర్, సుల్తాన్, విజయ్ చౌదరి, రంగస్వామి, ప్రకాష్, యూనిస్, కలిముల్లా, వాల్మీకి హరి ప్రసాద్ కౌన్సిలర్,వైసీపీ పట్టణ అధ్యక్షులు అంజాద్ అలీ, మండల అధ్యక్షుడు రాజమోహన్ రెడ్డి,కమిషనర్ శ్రీనివాసరావు, సచివాలయ సిబ్బంది, అధికారులు, వైసీపీ నాయకులు, బైరాపురం మహబూబ్ బాషా రైతు భరోసా కేంద్ర ఛైర్మన్, మోతుల్లా, లాలు, వరాల మాలిక్, తిమోతి,తదితరులు పాల్గొన్నారు.

వ్యాధి నిరోధక టీకాలపై ప్రత్యేక శ్రద్ధ చూపండి

విశాలాంధ్ర - రుద్రవరం : వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని వ్యాధి నిరోధక టీకాల జిల్లా అధికారి ప్రభావతి అన్నారు. బుధవారం మండల పరిధిలోని నరసాపురం గ్రామంలోని ప్రాథమిక వైద్యశాలను ఆమె పరిశీలించారు. ఆమె వైద్యశాలలోని పలు రికార్డులను పరిశీలించారు. తిప్పారెడ్డిపల్లె గ్రామములోని అంగన్వాడి సెంటర్, ఆరోగ్య ఉప కేంద్రాన్ని ఆమె తనిఖీ చేశారు. స్థానిక నర్సాపురం ఆరోగ్య కేంద్రంలో ఆమె మాట్లాడుతూ ప్రజలకు అందించే వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాలపై వైద్యాధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సిబ్బందికి ఆమె సూచించారు. ఈమె వెంట వైద్యాధి కారులు బాబు, సునీత, సూపర్వైజర్ జయలక్ష్మి, బాబయ్య సిబ్బంది ఉన్నారు.

అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యం పట్టివేత

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : పట్టణంలో విజిలెన్స్ సిఐ నాగరాజు యాదవ్

ఆధ్వర్యంలో బుధ వారం దాడులు నిర్వ హించారు. ఈ దాడు ల్లో అక్రమంగా గోడౌ న్లలో దాచి ఉంచిన రేషన్ బియ్యాన్ని వారు పట్టుకున్నారు. పడకండ్లకు వెళ్లే రహదారి సమీపంలో ఒక గోడౌన్ లో అక్రమంగా నిల్వ ఉంచిన బియ్యాన్ని పరిశీలించి సీజ్ చేశారు. అలాగే పట్టణంలో మరొక ప్రదేశంలో రహస్య నిర్వచనం ప్యాకెట్లను గుర్తించి వాటిని కూడా సీజ్ చేశారు. దాదాపు ఎనిమిది వందలకు పైగా బియ్యం ప్యాకెట్లు అధికారుల దాడుల్లో పట్టుబడడం జరిగింది. సమాచారాన్ని తహసిల్దార్ కు తెలియజేయగా ఆయన వెంటనే సివిల్ సప్లై డిప్యూటీ తాహాసిల్దారును విజిలెన్స్ అధికారుల వద్దకు పంపడం జరిగింది. పంచనామా నిర్వహించిన అనంతరం పట్టుబడ్డ రేషన్ బియ్యాన్ని సిఎస్డిటి శేఖర్ రెడ్డి కి అప్పగించారు. ఈ రేషన్ బియ్యాన్ని రుద్రవరం ప్రభుత్వ గోదాంకు తరలించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ జీవన్ గంగనాథ్ బాబు, ఎస్సై తిమ్మయ్య ఉన్నారు.

మిరప పంట పై సస్యరక్షణ

విశాలాంధ్ర-వెలుగోదు : మిరప పంటలో అధిక దిగుబడి సాధించుటకు, రైతులు వ్యవసాయ అధికారుల సూచనలు పాటించి, సస్యరక్షణ చర్యలు చేపట్టాలని ఆత్మకూరు డివిజన్ సహాయ సంచాలకులు ఆంజనేయులు చెప్పారు.మండలం లోని అబ్దుల్లా పురం గ్రామంలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో బుధవారం మిరప పంట పై రైతులకు శిక్షణ కార్యక్రమంలో నిర్వహించారు.మిరప పంటలో ఆశించు రసం పీల్చు పురుగుల యాజమాన్య పద్ధతులపై ప్రదర్శన చేసి రైతులకు అవగాహన కల్పించారు. వ్యవసాయ అధికారిని సునీత, వెలుగోదు ఏఈఓలు, ఆర్బికే సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వం మైనార్టీలకు స్కాలర్ షిప్ రద్దు చేయడం దారుణం

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : కేంద్ర ప్రభుత్వం మైనార్టీలకు ఇస్తున్న మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ స్కాలర్షిప్ ను రద్దు చేయడం దారుణమని కాంగ్రెస్ పార్టీ స్టేట్ మైనార్టీ కార్యదర్శి శంసుల్ హక్ విమర్శించారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో బుధవారం ఆయన మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ముస్లింల మీద అక్కస్సుతో ఉదేశ పూర్వక ంగా స్కాలర్ షిప్ ను తీసేయడం జరిగిందన్నారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అన్ని వర్గాలను మోసం చేసిందన్నారు. రానున్న ఎన్నికల్లో కేంద్రం లో కాంగ్రెస్

ప్రభుత్వం వస్తుందని, రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుతారని తద్వారా బిజెపి ప్రభుత్వం ఏదైతే రద్దు చేశారో, కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగి స్తుందని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఇటీవల కురిసిన అకాల వర్షాలతో రైతులు పంటలు నష్టపోయారన్నారు. ప్రభుత్వము అధికారుల తో సర్వే చేయించి అన్ని పంటలకు ఎకరాకు 20వేల రూపాయలు నష్టపరిహారం చెల్లిం చాలని కాంగ్రెస్ పార్టీగా డిమాండ్ చేస్తున్నామన్నారు అలాగే రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంతోపాటు వర్షంలో తడిసిన, రంగు మారిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.

వైభవంగా సరస్వతి మాత విగ్రహ ప్రతిష్ట

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్ : శిల్పా చక్రపాణి రెడ్డికి మేళతాళాలతో థెరిస్సా కాలేజీ యాజమాన్యం స్వాగతం పలికారు. కళాశాలలో ఏర్పాటు చేసిన సరస్వతి మాత విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి పాల్గొన్నారు. కళాశాలలో విగ్రహ ప్రతిష్ట అనంతరం సర్వమత ప్రార్థనలో పాల్గొన్న ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి పట్టణంలోని థెరిసా జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సరస్వతీ మాత విగ్రహ ప్రతిష్ట పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి పాల్గొని వేద పండితుల ఆశీర్వాదాలు పొందారు. థెరిస్సా కళాశాలలో సరస్వతి మాత విగ్రహం ఏర్పాటు చేయడం చాలా మంచి సంప్రదాయం అని థెరిస్సా కాలేజీ యాజమాన్యం వెంకటేశ్వర్లుని అభినందించారు. ఈ పూజ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, యాజమాన్యం, ప్రైవేటు పాఠశాల యాజమాన్యలు, పూర్వ విద్యార్థులు, విద్యార్థులు, పెద్దలు,మండల నాయకులు, కౌన్సిలర్లు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

తహసిల్దార్‌కు డిప్యూటీ కలెక్టర్ పదోన్నతి

విశాలాంధ్ర - బనగానపల్లె : నంద్యాల జిల్లా బనగానపల్లె మండలం తహసిల్దారుగా విధులు నిర్వహిస్తున్న రామకృష్ణకు డిప్యూటీ కలెక్టర్‌గా పదోన్నతి రావడం జరిగింది. 1983లో అనంతపురం జిల్లాలోని కలెక్టర్ కార్యాలయం నందు జూనియర్ అసిస్టెంట్గా విధులు నిర్వహించారు. అలాగే 1986లో అనంతపురం జిల్లాలోని రామగిరి మండలంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహించడం జరిగింది. 1996 సంవత్సరంలో అనంతపురం జిల్లాలోని బ్రహ్మసముద్రంలో డిప్యూటీ తహసిల్దార్‌గా విధులు నిర్వహించారు. అలాగే 2009 సంవత్సరంలో కర్నూల్ జిల్లాలోని చిప్పగిరి మండలంలో తహసిల్దారుగా విధులు నిర్వహించడం జరిగింది. ప్రస్తుతం బనగానపల్లె మండలం తహసిల్దారుగా విధులు నిర్వహిస్తూ డిప్యూటీ కలెక్టర్‌గా పదోన్నతి పొందడం జరిగింది. బుధవారం సాయంత్రం స్థానిక రెవిన్యూ సిబ్బంది మరియు సిపిఐ మండల సహాయ కార్యదర్శి శివయ్య బిజెపి శివకృష్ణయాదవ్ తహసిల్దార్ రామకృష్ణను ఘనంగా సన్మానించడం జరిగింది.

పారిశుద్ధ్య కార్మికులకు క్రిస్మస్ కానుక పంపిణీ

విశాలాంధ్ర-శిరివెళ్ల : మండల కేంద్రంలోని మేజర్ పంచాయతీ గ్రామంలో పనిచేస్తున్నటువంటి పారిశ్యుద్ద కార్మికులకు క్రిస్మస్ కానుక పంపిణీ చేసినట్లు సర్పంచ్ ఎల్ సాలమ్మ చంద్ర,ఉపసర్పంచ్ బసాపురం ఇంతియాజ్ పేర్కొన్నారు. దుస్తులు ఆహార పదార్థాలు సబ్బులు చెప్పులు, మహిళా కార్మికులకు చీరలు,పరచూట్ ఆయిల్ కార్మిక దుస్తులు, టైలరింగ్ ఖర్చు నగదు తదితర క్రిస్మస్ కానుక కిట్లను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బసాపురం అబ్దుల్ సలాం ఈటీవిఆర్‌డి సాల్మన్ రాజ్ చేతుల మీదు గా 21 మంది పారిశుద్ధ కార్మికులకు అందజేశారు. ఈ సందర్భంగా ఉపసర్పంచ్ ఇంతియాజ్ మాట్లాడుతూ శిరివెళ్ల మేజర్ పంచాయతీ ప్రజల ఆరోగ్య సంరక్షణ నిమిత్తం పారిశుద్ధ్యం పనులు చేస్తూ జగనన్న స్వచ్ఛ సంకల్పానికి కృషి చేస్తున్న నేపథ్యంలో పేదలు పండుగ నాడు పస్తులు ఉండకుండా ఇంటిల్లిపాది

సంతోషంగా పండుగ జరుపుకోవాలన్న సదుద్దేశంతో క్రిస్మస్ కానుక పంపిణీ చేశామన్నారు. సీనియర్ అసిస్టెంట్ సుబ్రహ్మణ్యం జూనియర్ అసిస్టెంట్ నవీన్ రెడ్డి బిల్ కలెక్టర్లు అన్వర్, గిరి సిపి ఆపరేటర్ నయూం మరియు శానిటరీ మేస్త్రి రాజారావు ఇతర సిబ్బంది పాల్గొన్నారు

పంట నమోదు చేసుకోండి

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మండలంలోని ఆయా గ్రామాల రైతులు రబీ కాలంలో సాగు చేసిన పంటలను ఈ-క్రాప్ ద్వారా పంట నమోదు చేసుకోవాలని మండలవ్యవ సాయ అధికారి పవన్ కుమార్ కోరారు. బుధవారం మండలంలోని బెలుం గ్రామ పరిధిలో సాగు చేసిన మినుము, పప్పు సెనగ పంటలను ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడు తూ రబిలో సాగుచేసిన పంటలను ప్రతి రైతు తప్పనిసరిగా పంట నమోదు చేయించుకోవాలని తెలిపారు. ఆధార్ కార్డ్, పొలం పాస్ బుక్ పత్రాలతో రైతులు సంబంధిత ఆర్‌బికేలో గ్రామ వ్యవసాయ సహాయకులు, ఉద్యాన అసిస్టెంట్లను సంప్రదించి ఈ-క్రాప్ చేయించుకోవాలన్నారు. ఇప్పటికే ఆయా గ్రామాల్లోని ఆర్‌బికేలలో పంట నమోదు కార్యక్రమం ప్రారంభమైందని తెలిపారు.

అంగన్ వాడీ కేంద్రం తనిఖీ

విశాలాంధ్ర- ఉయ్యాలవాడ : మండల కేంద్రమైన ఉయ్యాలవాడలోని ఒకటి, నాలుగవ అంగన్ వాడి కేంద్రాలను తహశీల్దార్ రవి కుమార్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.

అంగన్ వాడీ కేంద్రంలో పిల్లల హాజరు పట్టిక, పిల్లల కు అందించే గుడ్లు, పౌష్టికాహారాన్ని పరిశీలించారు. పిల్లలకు గర్భవతులు, బాలింతలకు అందించే పౌష్టికాహారంలో నాణ్యత తప్పనిసరిగా పాటించాలని కార్యకర్తలు ఫకూర్ బి.రాజేశ్వరమ్మలకు సూచించారు. తహశీల్దార్ మాట్లా డుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అంగన్ వాడి కేంద్రాలు, పాఠశాలల్లో అమలవుతున్న మధ్యాహ్న భోజనం, పౌష్టికాహారంపై తనిఖీలు నిర్వహిస్తున్నా మన్నారు. ఈ తనిఖీల్లో గుడ్లపై ఉండవలసిన రంగు లేకపోవడం గుర్తించామ న్నారు. గుడ్లు నాణ్యతగా ఉన్నాయన్నారు. వీఆర్వో రవిప్రసాద్ పాల్గొన్నారు.

మండలంలో220 హెక్టార్ల వరికి నష్టం

విశాలాంధ్ర - నంద్యాల రూరల్ : ఇటీవల ఏర్పడిన మాండోస్ తుఫాను వల్ల కురిసిన వర్షాలకు నంద్యాల మండలంలోని గ్రామాల్లో 220హెక్టార్ల వరి అలాగే 77 హెక్టార్ల మినుము పంటలకు నష్టం వాటిల్లే అవకాశం ఉండేదని నంద్యాల మండలం వ్యవసాయ అధికారి స్వప్నిక రెడ్డి అన్నారు. గత నాలుగు రోజులుగా కురిసిన వర్షాల వల్ల వరి పంట మరియుమినుము పంటలు పూర్తిగా నేలమట్టం అయ్యాయన్నారు.కాగా మండలంలోని రాయమాల్పురం, పాండురంగాపురం, ఐలూరు, కొత్తపల్లి గ్రామాలతో పాటు బిల్లలాపురం, మూలసాగరం గ్రామాల్లో పంటలు వేసిన నేలమట్టం కావడంతో రైతులకు నష్టము వాటిల్లే అవకాశం తగ్గిందన్నారు. కానీ ఇలాగే ఇంకా రెండు రోజులు వర్షం పడి ఉంటే రైతులు పూర్తిగా నష్టపోయేవారని ఆమె పేర్కొన్నారు. ప్రభుత్వం ఆదేశాల మేరకు అన్ని గ్రామాల్లో పంటలు పరిశీలించడం ఉందన్నారు. దీంతో నష్టం వాటిల్లిన రైతులను గుర్తించి వారిని ఆదుకోనేందుకు ప్రభుత్వానికి నివేదిక పంపుతామని ఆమె తెలిపారు.

నాపరాతి గని సమస్యల దీక్షకు తరలిరండి

విశాలాంధ్ర - అవుకు : బనగానపల్లి మాజీ శాసనసభ్యుడు బీసీ జనార్దన్ రెడ్డి నాపరాతి గనీ సమస్యల కోసం బందర్లపల్లి చెక్పోస్ట్ దగ్గర గురువారం తలపెట్టిన దీక్షను విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఐవి పక్కిరా రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బనగానపల్లి మాజీ శాసనసభ్యులు బీసీ జనార్దన్ రెడ్డి గురువారం ఉదయము ఎనిమిది గంటలకు అంకిరెడ్డిపల్లి నుండి గని యజమానులు మరియు కార్మికులు, కార్యకర్తలతో కలిసి బందార్లపల్లి చెక్పోస్ట్ వద్ద ఏర్పాటుచేసిన దీక్షాస్థలికి చేరుకుని దీక్షను ప్రారంభిస్తారని అన్నారు. నాపరాతి పరిశ్రమ అభివృద్ధికి జనార్దన్ రెడ్డి ఎప్పుడూ సహాయ సహకారాలు అందిస్తున్నారన్నారు.అధిక రాయలటీల వలన నాపరాతి గనుల మీద ఆధారపడి జీవిస్తున్న వేలాది కుటుంబాలకు అధిక భారం పడు తుందని అన్నారు. దీక్షకు మద్దతుగా సంఘ పట్నం, సుంకేసుల, చెర్లోపల్లి, రామాపురం గ్రామాలకు చెందిన గని యజమానులు మరియు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు.

తృటిలో తప్పిన ప్రమాదం

విశాలాంధ్ర - చాగలమర్రి : చాగలమర్రి గ్రామసమీపంలోని చింతలచెరువు రస్తాలో మలుపుల వద్ద బుధవారం తృటిలో పెను ప్రమాదం తప్పింది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు చింతలచెరువు నుండి వెంకట నరసింహారెడ్డి తన సొంత కారు నడుపుకుంటు వస్తూ చాగలమర్రి గ్రామ సమీపంలో రోడ్డు ప్రక్కన ఉన్న రోడ్డు రోలర్‌ను ఢీ కొట్టాడు. ఈ ప్రమాదంలో కారు ధ్వంసం కాగా అదృష్టవశాత్తూ నరసింహారెడ్డి ఎలాంటి గాయాలు లేకుండా సురక్షితముగా బయటపడ్డాడు. ఈయన చింతలచెరువు నుండి చాగలమర్రికి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది.

జిల్లాస్థాయి సైన్స్ పేయిర్‌కు విద్యార్థులు ఎంపిక

విశాలాంధ్ర - ఉయ్యాలవాద : జిల్లా స్థాయిలో నిర్వహించే సైన్స్ ఫెయిర్ కార్యక్రమానికి మండలంలోని వివిధ పాఠశాలకు చెందిన 25 మంది విద్యార్థులు ఎంపిక అయినట్లు ఎంఈఓ అనురాధ తెలిపారు. బుధవారం ఆమె మాట్లాడుతూ మంగళవారం స్థానిక మోడల్ స్కూల్‌లో నిర్వహించిన మండల స్థాయి సైన్స్ ఫెయిర్ కార్యక్రమానికి మండలంలోని వివిధ పాఠశాల విద్యార్థులు హాజర య్యారన్నారు. వాతావరణంలో మార్పులు అనే అంశంపై ఉయ్యాలవాడ జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన ఐదు మంది విద్యార్థులు, ఎకో ఫ్రెండ్లీ విభాగంలో మోడల్ స్కూల్‌కు చెందిన నలుగురు విద్యార్థులు, కంప్యూటర్ పరిజ్ఞానంలో మోడల్ స్కూల్‌కి చెందిన ముగ్గురు విద్యార్థులు,ఎటిఎల్‌లో మోడల్ స్కూల్‌కు చెందిన ముగ్గురు విద్యార్థులు, గణిత విభాగంలోపుచ్చకాయలవల్లె కస్తూరి బాలికల పాఠశాలకు చెందిన ఐదుగురు విద్యార్థినిలు,పరిసరాల పరిశుభ్రతపైహరివరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఐదుగురు విద్యార్థులు ఎంపికైనట్లు ఎంఈఓ స్పష్టం చేశారు.

రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో రక్తగ్రూపుల నిర్ధారణ

విశాలాంధ్ర - నంద్యాల : ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నంద్యాల జిల్లా

శాఖ ఆధ్వర్యంలో మీ రక్త గ్రూపును తెలుసుకోండనే కార్యక్రమంలో భాగంగా బుధవారం ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల యందు రక్త గ్రూపులు, రక్తదానము, రక్తహీనత అనే అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని రెడ్ క్రాస్ సొసైటీ వైస్ ఛైర్మన్ మారుతి కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా కోశాధికారి నాగేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు యాకుబ్, ఉస్మాన్ భాష, స్కూలు ఉపాధ్యాయులు అరుణ, పద్మావతి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ప్రతి ఒక్కరికి బ్లడ్ గ్రూప్ పరీక్షలు నిర్వహించి రక్తదానం పైన అవగాహన కల్పించే కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో మొదటి విడతగా దాదాపు 150మంది విద్యార్థులకు బ్లడ్ గ్రూప్ పరీక్ష నిర్వహించడం జరిగిందన్నారు. భవిష్యత్తులో అన్ని కళాశాలల్లో, ఉన్నత పాఠశాలలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి రక్తదానము రక్తహీనతను కాకుండా ప్రకృతి వైపరీత్యాలు ప్రథమ చికిత్స నాయకత్వ లక్షణాలు తదితర కార్యక్రమాలు కూడా ఆధ్వర్యంలో చేపట్టడం జరుగుతుందన్నారు.

జాతీయస్థాయి పోటీలకు విద్యార్థులు ఎంపిక

విశాలాంధ్ర - చాగలమర్రి : మండలంలోని ముత్యాలపాడు గ్రామ సమీపం

లోని బర్డ్స్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు జాతీయ స్థాయి సబ్ జూనియర్ జంప్‌రోప్ పోటీలకు ఎంపికైనట్లు బర్డ్స్ డైరెక్టర్ పాల్ రాజారావు, హెచ్ఎం సింధూరలు బుధవారం తెలియజేసారు.ఏర్పాటు చేసిన అభినందన సభలో వారు మాట్లాడుతూ ఇటీవల నంద్యాల జిల్లా గోవిందపల్లెలో జరిగిన రాష్ట్రస్థాయి జంప్‌రోప్ పోటీలలో పాఠశాలకు చెంది న షాన్ ధీరజ్, భార్గవిలు వెండి పతకాలు,వెంకట తేజస్విని,డింపల్, గురు దివ్యలు అత్యంత ప్రతిభ కనబరచి కాంస్య పతకాలు సాధించడంతో పాటు జాతీయస్థాయికి ఎంపికైనట్లు వారు వివరించారు.రానున్న ఫిబ్రవరి 2నుంచి మహారాష్ట్ర రాష్ట్రంలోని షిరిడిలో జరిగే జాతీయ స్థాయి జంప్‌రోప్ పోటీల లో పాల్గొంటారన్నారు. జాతీయ స్థాయి ఎంపికైన విద్యార్థులను,వ్యాయామ ఉపాధ్యాయుడు రవిశంకర్‌ను బర్డ్స్ డైరెక్టర్ పాల్ రాజారావు,హెచ్ఎం సింధూర,పాఠశాల యాజమాన్యం,ఉపాధ్యాయులు,ఉపాధ్యాయేతర సిబ్బంది అభినందించారు.

రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - పగిద్యాల : షెడ్యూల్ కులాల స్వయం సహాయక సంఘ సభ్యులు శ్రీనిధిరుణాలను సద్వినియోగం చేసుకోవాలని నేషనల్ షెడ్యూల్ ట్రైబ్ జనరల్ మేనేజర్ డాక్టర్ కృష్ణవేణి కోరారు. బుధవారం చెంచుకాలనీలోని షెడ్యూల్ ట్రైబ్ కులాల స్వయం సహాయక సంఘ సభ్యులతో కలిసి వారి జీవన స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు.ఆమె మాట్లా డుతూ భారత ప్రభుత్వము ట్రైబల్ మంత్రిత్వ శాఖ నుంచి శ్రీనిధికి 50 కోట్లు రుణాలు మంజూరు చేసిందని తెలిపారు.ఎస్టీ సంఘ సభ్యులకు మాత్రమే ఈ రుణాలు కేటాయించడం వలన ఒక్కొక్కరు 50వేల రుణాలు పొంది వారి జీవన స్థితిగతులను మెరుగుపరుచుకోవాలని ఆమె కోరారు యమునా సంఘ సభ్యులు తీసుకున్న శ్రీనిధి రుణాల ద్వారా చేపట్టిన కుటీర పరిశ్రమలను ఆమె పర్యవేక్షించారు.పొరకలు, బుట్టలు,ముగ్గుపొడి, తయారు చేసి గ్రామాలలో విక్రయిస్తారని సంఘ సభ్యులు మల్లేశ్వరి,వెంకటలక్ష్మి,మంగమ్మ,తెలిపారు. తీసుకున్న రుణాలను మొండిబకాయలు లేకుండా సకాలంలో చెల్లించాలని తెలిపారు.

వైసీపీ పతనం ఖాయం

విశాలాంధ్ర - బనగానపల్లె : ప్రజల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టిన వైసీపీ పార్టీ భవిష్యత్తు కూడా 2024 సంవత్సరం ఎన్నికల్లో అంధకారం కావడం ఖాయమని పాతపాడు గ్రామ సర్పంచ్ బెదుదల మహేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం పాతపాడు గ్రామంలో బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బిసి జనార్ధన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఇదేం కర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమం నిర్వహించారు.మిట్టపల్లి సర్పంచ్ తులసి రెడ్డి, సెంకేశ్వర్ రెడ్డి, శివ శంకర్,రామచంద్రారెడ్డి, వెంకట్ రెడ్డి, శివ నారాయణ, గోపాల కృష్ణ, షేకన్నా పాల్గొన్నారు.

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 15, డిసెంబర్ 2022

పారదర్శకంగా కోర్టు ఉద్యోగాల భర్తీ

విశాలాంధ్ర - కర్నూలు లీగల్ : కర్నూలు కోర్టు ఉద్యోగ నియామకాలను అర్హతే ప్రామాణికంగా పారదర్శకంగా భర్తీ చేయనున్నట్లు ఉమ్మడి కర్నూలు మరియు నంద్యాల జిల్లాల ప్రధాన న్యాయమూర్తి ఎన్.శ్రీనివాసరావు స్పష్టం చేశారు. బుధవారం స్థానిక జిల్లా న్యాయ సేవ సదన్‌లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సిహెచ్ వెంకట నాగ శ్రీనివాసరావుతో కలిసి నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో జిల్లా జడ్జి ఎన్.శ్రీనివాసరావు మాట్లాడారు. హైకోర్టుతో పాటు ఉమ్మడి కర్నూలు మరియు నంద్యాల జిల్లాలో ఉద్యోగాల భర్తీ కోసం నోటిఫికేషన్ ఇవ్వడం జరిగిందని ఈ ఉద్యోగాల భర్తీ విషయంలో కొంతమంది మోసపూరితమైన చర్యలకు పాల్పడుతున్నట్లు హైకోర్టు వారి దృష్టికి వచ్చిందని కర్నూలు జిల్లా జడ్జి ఎన్.శ్రీనివాసరావు తెలియజేశారు. అటువంటి వారి మీద కేసస్ రిజిస్టర్ కూడా చేశారు. ఉమ్మడి కర్నూలు మరియు నంద్యాల జిల్లాల వ్యాప్తంగా ఉద్యోగాలకు నోటిఫికేషన్ జారీ చేయడం జరిగిందన్నారు. ఈ నెల 21నుంచి వచ్చేనెల 2వ తేదీ వరకు పరీక్షలు నిర్వహించబడుతాయన్నారు. అర్హతే ప్రామాణికంగా పారదర్శకంగా ఉద్యోగ నియామకాలను చేపట్టడం జరుగుతుందన్నారు. అయితే కొంతమంది కోర్టులలో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ మోసపూరిత చర్యలకు పాల్పడుతున్నట్లు, ఈ విషయాన్ని హైకోర్టు వారు తీవ్రంగా పరిగణిస్తున్నారని ఇటువంటి మోస పూరిత చర్యలకు పాల్పడే వారిని, వారి వివరాలను కోర్టు దృష్టికి తీసుకువచ్చినా, అలాంటి వారిపై చట్టపరమైన క్రిమినల్ కేసులు నమోదు చేసి శిక్షించడం జరుగుతుందని ఈ ఉద్యోగ నియామకాలు హైకోర్టు వారు అత్యంత కట్టుదిట్టంగా, ఆన్లైను విధానం ద్వారా, పారదర్శకంగా జరుగుతుందన్నారు. కావున ప్రతిభ ఆధారంగా అభ్యర్థులను నియమించడం జరుగుతుందనే విషయాన్ని గమనించాలన్నారు. ఉద్యోగాల భర్తీలో ధనం, సిఫార్సులకు తావులేదని కేవలం పూర్తిగా అభ్యర్థి స్వశక్తి సామర్థ్యాలపైనే ఆధారపడి ఉందన్నారు.

కరువు ప్రాంత విద్యార్థులకు అన్ని రకాల ఫీజులను రద్దు చేయాలి

విశాలాంధ్ర - ఆదోని : కర్నూలు జిల్లాలో విద్యనభ్యసిస్తున్న కరువు ప్రాంతాల విద్యార్థులకు ప్రభుత్వం అన్ని రకాల ఫీజులను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్య దర్శి శ్రీరాములుగౌడ్, జిల్లా సహాయ కార్యదర్శి షాభీర్ బాషా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఆదోని ఏఐవైఎఫ్ కార్యాలయంలో నియోజక వర్గ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో పశ్చిమ ప్రాంతం లో అధిక వర్షాలు ఎక్కువై సరైన కాలంలో పంటలు చేతికి రాక రైతులు అనేక అవస్థలు పడుతున్నారన్నారు. పొలంలో పెట్టిన పెట్టుబడులు కూడా రావడం లేదని,విద్యార్థులు కళాశాలలో చదివేందుకు ఫీజులు కట్టాలని తల్లిదండ్రులను అడిగితే వేసిన పంటలు ఎండిపోయి చేతికి రాలేదని ఇంకా మీకెక్కడ ఫీజులు కడతామని అవసరమైతే కాలేజీ చదువులు మానుకొని ఎక్కడికైనా వలసలు పోదామని విద్యార్థులను తల్లిదండ్రులు వలసలకు తీసుకెళుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధిక వర్షాల వల్ల పంటలు మొత్తం నీళ్లలో మునిగిపోయి, కొంతమంది రైతులు పొలాల్లోనే ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కరువుతో అల్లాడుతున్న కర్నూలు జిల్లా లో చదివే విద్యార్థులకు ప్రభుత్వం అన్ని రకాల ఫీజులను రద్దు చేయాలని అన్నారు. పేరుకు మాత్రమే ఆదోని రెండవ

ముంబాయి గా ప్రసిద్ధి చెందిందని, ప్రభుత్వ విద్యాసంస్థలు ఇంత వరకు ఏర్పాటు చేయలేదని, ప్రజా ప్రతినిధుల హామీలు కేవలం పత్రికా ప్రకటనలకు మాత్రమే పరిమితమయ్యారని ఆరోపించారు. ప్రజా ప్రతినిదుల హామీలు అమలు దిశగా ముందుకు వెళ్లడం లేదని, వాటి సాధన కోసం ఈ నెల16 నుంచి 20వరకు జిల్లా వ్యాప్తంగా పాదయాత్ర నిర్వహిస్తున్నామని, ఈ పాదయాత్ర ఆదోని నుంచే ప్రారంభిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ డివిజన్ అధ్యక్షులు, దస్తగిరి, డివిజన్ నాయకులు శివ ప్రసాద్, మల్లికార్జున, వీరేష్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - మంత్రాలయం : కరువు జిల్లా అయిన కర్నూలు జిల్లాలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు ప్రభుత్వం అన్ని రకాల ఫీజులను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీరాములు గౌడ్,జిల్లా ఉపాధ్యక్షుడు థామస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంత్రాలయం మండల ముఖ్య నాయకుల సమావేశం జూనియర్ కళాశాలలో జరిగింది. ఈ నెల16 నుంచి 20వరకు జిల్లా వ్యాప్తంగా పాదయాత్ర నిర్వహిస్తున్నామని,ఈ పాదయాత్ర మంత్రాలయం నుంచే ప్రారంభిస్తున్నామని వారు తెలిపారు. వారు మాట్లాడుతూ జిల్లాలో పశ్చిమ ప్రాంతంలో అధిక వర్షాలు ఎక్కువై సరైన కాలంలో పంటలు చేతికి రాక రైతులు అనేక అవస్థలు పడుతున్నారని, పొలంలో పెట్టిన పెట్టుబడులు కూడా రావడం లేదని, కొంతమంది రైతులు పొలాల్లోనే వాటిని చూసి ఆత్మహత్యలు చేసుకుంటున్నారని వాపోయారు.ఏఐఎస్ఎఫ్ నాయకులు మండల అధ్యక్ష,కార్యదర్శులు జాన్, అనిల్, రాము, ప్రవీణ్,లోకేష్, జయన్న, కిరణ్, పరశురాముడు పాల్గొన్నారు.

టీడీపీ విజయాన్ని ఎవ్వరూ ఆపలేరు

విశాలాంధ్ర - చిప్పగిరి : ఆంధ్రప్రదేశ్‌లో త్వరలో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయాన్ని ఎవరు ఆపలేరని ఆలూరు నియోజకవర్గం టీడీపీ ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే

కోట్ల సుజాతమ్మ అన్నారు. బుధవారం ఆలూరు నియోజకవర్గం చిప్పగిరి మండల పరిధిలోని కుందనగుర్తి గ్రామానికి చెందిన ప్రాక్టూర్ శ్రీలక్ష్మి, మిలిటరీ రామాంజనేయులు దంపతుల కుమార్తె చైతన్య వివాహానికి హాజరై గుంతకల్ గాయత్రి ఫంక్షన్ హాల్ నందు నూతన వధూవరులైన చైతన్య, ఉపేంద్రలను ఆశీర్వదించారు. అనంతరం ఆలూరు టీడీపీ ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ మాట్లాడుతూ ఆంధ్రప్ర దేశ్‌లో ప్రస్తుత వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ ఆగడాలను రాష్ట్ర ప్రజలు భరించలేకపోతున్నారని కనుక త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి విజయాన్ని ఎవరు ఆపలేం న్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి మెలిసిగా ఉంటూ ఐక మత్యంతో పార్టీ విజయానికి కృషి చేయాలన్నారు.కుందన గుర్తి సర్పంచ్ కొండా పురు షోత్తం, బెల్డోన సర్పంచ్ కరివేముల సావిత్రమ్మ భర్త గోవిందు, గుమ్మనూరు అంపయ్య,గుమ్మనూరుజయన్న, టిడిపినాయకులు పాల్గొన్నారు.

సచివాలయ సిబ్బందిపై ఎమ్మెల్యే ఆగ్రహం

విశాలాంధ్ర - కోసిగి : సచివాలయం ఒకటి పరిధిలో సచివాలయ సిబ్బందిపై ఎమ్మెల్యే ఆగ్ర హం వ్యక్తం చేశారు. బుధవారం గడప గడప మన ప్రభుత్వ కార్యక్రమంలోఎమ్మెల్యే బాలనాగిరెడ్డి గ్రామ సర్పంచ్ కుమారి అయ్యమ్మ అధ్యక్షతన, ఎంపీపీ పెండేకల్లు ఈరన్న,మండల ఇన్చార్జి మురళీమోహన్ రెడ్డి ఆధ్వర్యం లో కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో పనిచేస్తున్న వాలంటీర్లు, సచి వాల సిబ్బందిపై అసహనం వ్యక్తం చేశారు. అధికారంలో మేము కేవలం ఐదేళ్ల మాత్రమే ఉంటా మని, ఐదేళ్ల అనంతరం ప్రజా నిర్ణయం మేరకే ప్రభుత్వం ఏర్పడు తుందని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలతో మమేకమై పనిచేయాలన్నారు. నాయకుల కంటే కూడా అధికారుల దగ్గరే ప్రజలు సమస్యల పరిష్కారం కోసం వస్తుంటారన్నారు. కాబట్టి ప్రతి ఒక్క అధికారి బాధ్యతగా పనిచేసి ప్రజల మెప్పు పొందాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి వస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందించి వారి అభివృద్ధికి కృషి చేయాలన్నారు. అధికారుల పనితీరు వల్లే ప్రభుత్వాలు అధికారంలోకి వస్తాయని గుర్తు చేశారు. కనీసం బాధ్యత మరిచి మీరు వ్యవహరిస్తే ప్రభుత్వానికి ఇటు ప్రజలకు నాయకులతో పాటు అధికారులు సైతం చులకన వుతారన్నారు. అర్హత ఉండి ఏవైనా సమస్యల కోసం వస్తే ప్రభుత్వ ఆఫీసుల చుట్టూ పదేపదే తిప్పించుకోకుండా వారి సమ స్య పరిష్కారం చేయాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ఎన్నికల హామీలో భాగంగా అవ్వతాతలకు పెన్షన్ పెంపును జనవరి నెల నుంచి 2750 పెంచడంతో ఇచ్చిన మాటకు కట్టుబడి నిలబడిన ఘనత సియం జగనన్నదన్నారు.నాడిగేని నరసింహులు, బెట్టన్న గౌడ్, మహంతేష్ స్వామి, షౌఖత్ అలీ,నాడిగేని నాగరాజు, జగదీష్ స్వామి, మాణిక్యరాజు, దళవాయి మంగమ్మ,హెూళగుంద కోసిగయ్య, కాంట్రాక్ట్ బసిరెడ్డి, సచివాలయ సిబ్బంది మరియు వాలింటర్లు తదితరులు పాల్గొన్నారు.

అందరి సహకారంతో గ్రామాభివృద్ధి చేపట్టాలి

విశాలాంధ్ర - హెూళగుంద : అందరి సహకారంతో గ్రామాభివృద్ధి చేపట్టాలని హెుళగుందా గ్రామ కార్యదర్శి రాజశేఖర్ గౌడ్ అన్నారు ఎండిఓ కార్యాలయంలో రెండో రోజు బుధవారం ఎంపీపీ తంబాకు నూర్జహాన్ బీ ఆధ్వర్యంలో జరిగిన జీడి డిపి శిక్షణా తరగతుల్లో ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర నిధులను సద్వినియోగం చేసుకొని పక్క ప్రణాళికతో గ్రామాభివృద్ధి చేపట్టాలని పేర్కొన్నారు. గ్రామ భౌగోళిక ప్రకారం స్థానిక ఆదాయ వనరులను ఏర్పరచుకొని ప్రజా సమస్యలు తీర్చాలని అన్నారు. గ్రామంలో ప్రజలకు 29అంశాల సమస్యలు తీర్చడానికి ప్రజా ప్రతినిధులు బాధ్యత వహించాలని అన్నారు. గ్రామంలో త్రాగు, వైద్య,విద్యతోపాటు మౌలిక వసతులు ప్రజలకు కల్పించాలని స్పష్టం చేశారు. గ్రామ ప్రజలు విద్యావంతులు మేధావులు గ్రామ పెద్దలు ప్రజా ప్రతినిధులతో గ్రామ ప్రణాళికను రూపొందించుకొని గ్రామ సభలో ఆమోదించు కోవాలని విజ్ఞప్తి చేశారు .చక్కటి గ్రామ ప్రణాళిక ఉంటే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడానికి ఎంతో అనుకూలమవుతుందని అన్నారు. శిక్షణా తరగతుల్లో గ్రామ సర్పంచులు ,వార్డ్ మెంబర్లు,ఎంపీటీసీ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

పట్టు వదలని కాలనీవాసులు

విశాలాంధ్ర - మదికెర రూరల్ : మండల కేంద్రమైన మద్దికేర పరిధిలోని మద్దికేర మండల కేంద్రంలోని సర్వే నంబర్ 444/2 నందు గల ప్రభుత్వ భూమిని ఎస్సీ, ఎస్టి వర్గానికి చెందిన వారికే కేటాయించాలని మండల ఎమ్మార్పీఎస్ నాయకులు ర్యాలీ నిర్వహించి అనంతరం తాసిల్దార్ కార్యాలయం నందు ధర్నా చేసి తాసిల్దార్ నాగరాజుకు వినతిపత్రం అందజేయడం జరిగింది.ఎమ్మార్పీఎస్సీ రాష్ట్ర నాయకులు సుభాష్ మాట్లాడుతూ గతంలో ఎస్సీలపై అనేక మార్లు దాడి జరిగిన సంఘటనలు చోటు చేసుకున్నాయి కాబట్టి ఆ పట్టాలలో వివిధ కులస్తులకు పట్టాలు ఇవ్వడం వల్ల భవిష్యత్తులో అనేక రకాల సమస్యలు ఎదురవుతాయి గ్రామంలో సమస్యలు రాకుండా ఉండాలంటే ఈ పట్టాలు కేవలం ఎస్సీ ఎస్టీలకు కేటాయించాలని అన్నారు. మండల నాయకులు పారారాఘవేంద్ర,శాంతరాజు,రత్నమయ్య,చిన్న షేకప్ప నాగేష్, ఉల్లిగప్ప, బాలకృష్ణ, ఆంజనేయులు, ఎంకమ్మ, లక్ష్మీదేవి, ఎస్సీ కాలనీవాసులు పాల్గొనడం జరిగింది.

మహిళలు భాగ్యసామ్యం కావాలి

విశాలాంధ్ర - గోనెగండ్ల : గోనెగండ్లలో మహిళ మార్ట్ ఏర్పాటు కోరకు పోదుపు మహిళలు భాగ్యసామ్యం కావాలని పిలుపునిచ్చారు.బుధవారం మండల కేంద్రమైన గోనెగండ్ల లో స్థానిక వెలుగు కార్యాలయం లో మండల మహిళా సమాఖ్య సభ్యులతో,గ్రామ ఐక్య సంఘం సభ్యులు తో,వివోఏ లతో మహిళా మార్ట్ పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా పిడి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ మహిళా ఏర్పాటు చేయాలని పోదుపు మహిళలు ప్రతి సభ్యురాలు 400/-రూ.ఇచ్చి మహిళా మార్ట్ కు భాగ్యసామ్యం కావాలని కోరారు.ప్రతి గ్రూప్ నుంచి 4000/- రూ గ్రూప్ తీర్మానం చేసి ఇవ్వలని కోరారు.ఈ అవకాశాన్ని పోదవు మహిళ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ గోపాలకృష్ణ, ఎంపిడివో ప్రవీణ్ కుమార్,ఎసి శ్రీనివాసులు,ఎపియం హెమలత,సి సి లు వీరకృష్ణుడు,వెంగన్న,లలితరాణీ, శకుంతల, సమాఖ్య సభ్యులు,వివోఏ లు పాల్గొన్నారు.

రైతు రక్షణ కాలినడక యాత్రను జయప్రదం చేయండి

కోడుమూరులో

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : డిసెంబర్ 16నుండి 20వరకు సీపీఐ, ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతు రక్షణ కాలినడక యాత్ర నిర్వహించడం జరుగుతుందని ఈ యాత్రలో అధిక సంఖ్య లో రైతులు,సీపీఐ కార్యకర్తలు, రైతు సంఘం నాయకులు పాల్గొని విజయ వంతం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బి గిడ్డయ్య పిలుపునిచ్చారు. బుధవారం సీఆర్ భవన్‌నందు రైతు సంఘం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ జగన్నాథం, సీపీఐ నగర కార్యదర్శి పి. రామకృష్ణారెడ్డి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కె. శ్రీనివాసులు, నగర అధ్యక్షులు బాబాయ్యతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. గిడ్డయ్య మాట్లాడుతూ అధిక వర్షాలు, నకిలీ పత్తి విత్తనాల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవాలని పంట నష్ట పరిహారం అందచేయాలని కోరుతూ ఈనెల 16వ తేదీన జిల్లా వ్యాప్తంగా సీపీఐ, రైతు సంఘం ఆధ్వర్యంలో నాలుగు బృందాలుగా ఏర్పడి పాదయాత్ర ప్రారంభించడం జరుగుతుందని 16వ తేదీన ఆదోని నుండి ప్రారంభమయ్యే కాలినడక యాత్రను ప్రారంభించడానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి. కామ్రేడ్ రామచంద్రయ్య, మంత్రాలయం నుండి ప్రారంభమయ్యే యాత్రను ప్రారంభించడానికి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ గుజ్జుల ఈశ్వరయ్య,మద్దికేర నుండి ప్రారంభమయ్యే యాత్రను సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ జగదీష్, కట్టారు కొండ(క్రిష్ణగిరి మండలం) నుండి ప్రారంభమయ్యే యాత్రను రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ కే వీవీ ప్రసాద్ ప్రారంభిస్తారని తెలిపారు. 16వ తేదీ ప్రారంభమైన నాలుగు బృందాలు 18వ తేదీ సాయంత్రం కోడుమూరులో బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరిగిందని ఈ బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ కె.రామకృష్ణ పాల్గొని ప్రసంగిస్తారన్నారు. కోడుమూరులో బస చేసి 19వ తేదీ ఉదయం కోడు మూరు నుంచి బయలుదేరి కర్నూల్ నగర సమీపంలోని 19వ తేదీ సాయంత్రం బహిరంగ సభ నిర్వహించి అనంతరం 20వ తేదీ మంగళవారం బళ్లారి చౌరస్తా నుండి వేలాదిమంది రైతులతో పార్టీ కార్యకర్తలతో కలెక్టర్ కార్యాలయం వరకు యాత్ర నిర్వహించి కలెక్టర్ కార్యాలయం ముందు సభ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సభకు సీపీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ రామకృష్ణతో పాటు జిల్లాలోని వివిధ రాజకీయ పార్టీ నాయకులు, సిపిఎం, తెలుగుదేశం, కాంగ్రెస్, జనసేన పార్టీ నాయకులు పాల్గొని ప్రసంగిస్తారన్నారు. అధిక సంఖ్యలో రైతులు, ప్రజానికం,కార్మికులు,పార్టీ కార్యకర్తలు రైతు సంఘం నాయకులు, పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

ఆలూరులో

దేవనకొండ రూరల్‌లో

పక్కా ప్రణాళికతో పిఎంజెవై రిజిస్ట్రేషన్లు పూర్తి చేయండి

విశాలాంధ్ర - ఆదోని : ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరియు వాటి ద్వారా లబ్ధి పొందిన లబ్దిదారులు వివరాలను ప్రజలకు కనపడేలా చర్యలు తీసుకోవాలని సచివాలయ సిబ్బందిని జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వరరావు అన్నారు. బుధవారం ఆదోని మండలంలోని మండగిరి మరియు అరెకల్ గ్రామ సచివాలయం,లేఅవుట్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి జన్ ఆరోగ్యశ్రీ యోజనకు సంబంధించి లబ్దిదారులు నుండి వివరాలు తీసుకొని త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. ప్రతి రోజు వాలంటీర్లకు టార్గెట్లను కేటాయించి వారు పూర్తి చేసేలా అవగాహన కల్పించి వారం రోజుల లోపు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాల న్నారు. సచివాలయానికి వస్తున్న సర్వీసులను మెరుగు పరచడానికి సమర్పించిన ధరఖాస్తులకు సంబంధించిన సర్టిఫికెట్లను ఆమోదింపజేసేలా డిజిటల్ అసిస్టెంట్ కృషి చేయడం సచివాలయ వ్యవస్థను ప్రజలు ఉపయోగించు కుంటారన్నారు. అనంతరం సచివాలయ సిబ్బంది వారు చేసే రోజు వారి విధులను అడిగి తెలుసుకున్నారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్‌కు సంబంధించి నాడు-నేడు, ప్రభుత్వ ప్రాథాన్యత భవనాలు తదితర వాటికి ప్లాన్ వేసి అమలు పరిచేలా చూడాలన్నారు. హెడ్ మాస్టర్ లాగిన్ నందు పాఠశాలకు సంబంధించి అదనపు తరగతులను నిర్మాణంలో ఉన్న వాటిని కూడా పరిశీలించాలన్నారు. ఆరోగ్య కార్యకర్తలు అంగన్వాడీ కేంద్రాలు, స్కూలు తనిఖీ చేసి అనీమియా బారిన పడకుండా రికార్డ్ మెయింటైన్ చేయాలన్నారు. గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. హై రిస్క్ గర్భవతులకు సంబంధించి సచివాలయ వారీగా నివేదికలు తయారు చేసుకొని వారిని వారం రోజుల ముందే ఆసుపత్రిలో చేర్పించేలా చర్యలు తీసుకోవాలని ఆరోగ్య కార్యకర్తను ఆదేశించారు. సంక్షేమ అసిస్టెంట్ కు సంబంధించి సచివాలయ పరిధిలో ఉన్న వారందరికీ సంక్షేమ పథకాల లబ్ధి చేకూరేలా కృషి చేయాలన్నారు. మహిళ పోలీసులకు సంబంధించి వారి పరిధిలో ఉన్న స్కూల లో చదువు తున్న తొమ్మిది మరియు పదవ తరగతి విద్యార్థులకు ఏమైనా సమస్యలు వస్తే వాటిని ఎదర్కోవ దానికి వారికి అవగాహన కల్పించాలన్నారు. అలాగే వారి మొబైల్ ఫోన్‌లలో దిశా యాప్ ఇన్స్టాల్ చేసుకునేలా వారికి దిశా నిర్దేశం చేయాలన్నారు. సచివాలయానికి వచ్చే ప్రజల పట్ల గౌరవ మర్యాదలతో వ్యవహరించేలా సీనియర్ అధికారులు వారికి సూచించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. నవరత్నాలు పేదలం దరికీ ఇళ్ళ పథకంలో భాగంగా జగనన్న కాలనీలో 58 ఇళు మంజూరు కాగా, 45 ఇళ్లు ప్రారంభించామని, వాటిలో 34 ఆప్షన్ మూడు ద్వారా నిర్మిస్తున్నామని వాటిలో బిలో బేస్మెంట్ లెవెల్ 13, బేస్మెంట్ లెవెల్ 14, ఫ్లింత్ లెవెల్ 7 వరకు ఉన్నాయని హౌసింగ్ పిడి కలెక్టర్‌కు వివరించారు. సొంత నిర్మాణాలు చేసుకుం టున్న వారిలో బేస్మెంట్ లెవెల్‌లో ఒకటి, లెంటల్ లెవెల్‌లో ఒకటి నిర్మిస్తున్నారని తెలిపారు. ఇంటి నిర్మాణానికి రూ.1.80 లక్షలతో పాటు అదనంగా స్వయం సహాయక సంఘాల మహిళలకు 35వేల రూపాయలను పావలా వడ్డీతో బ్యాంకు రుణం అందజేయడం జరుగుతుందన్నారు. ఉచితంగా ఇసుక అంద చేయడం జరుగుతుందని, సిమెంట్, స్టీల్ మార్కెట్ ధరకంటే తక్కువ ధరకు అంద చేస్తున్నామని, ఇల్లు నిర్మించేందుకు ముందుకు వచ్చే వారికి ప్రభుత్వం తరపున అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్, ఆదోని తహసీల్దార్ వెంకటలక్ష్మి, ఎంపీడీఓ గీతావాణి తదితరులు పాల్గొన్నారు.

రిలయన్స్ ఆధ్వర్యంలో పైప్ లైన్ ఏర్పాటు

విశాలాంధ్ర - నందవరం : మండలం చిన్నకోత్తలి గ్రామంలో రిలయన్స్ ఫౌండేషన్ మరియు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో బుధ వారం పైప్ లైన్ పనులను సర్పంచ్ శివన్న,రిలయన్స్ ఫౌండేషన్ ప్రోగ్రాం ఫెసిలేటర్ కరుణ ప్ప,ఆర్డిప్ సంస్థ ఉసేని ప్రారంభించారు. వారు మాట్లాడుతూ ఫౌండేషన్ గ్రామ పంచాయితీల అభివృద్ధికి ప్రభుత్వ వ్యవస్థలు మరియు ప్రజలు మధ్య అను సంధాన కర్తగా నీటి సంరక్షణ పద్దతులు, అవగాహన కార్యక్రమాలతోపాటు అభి వృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తుందని తెలిపారు. గ్రామంలో తాగు నీటి సమస్య పరిష్కారానికి సహకరించి రిలయన్స్ ఫౌండేషన్ వారు చర్యలు చేపట్టడం సంతోషదాయకం అని గ్రామ ప్రజలు అన్నారు. మాజీ సర్పంచ్ సోమన్న,రఘునాథ్, మహబూబ్ భాష, రాముడు, రామాంజినేయులు, వీరేష్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

చేతగాని ప్రభుత్వాన్ని సాగనంపండి

విశాలాంధ్ర - పెద్దకడబూరు : ప్రజల సమస్యలను పరిష్కరించడంలో చేతగాని వైసీపీ ప్రభుత్వాన్ని సాగనంపాలని ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు ఏసేపు, టీడీపీ బిసి సాధికార రాష్ట్ర కమిటీ సభ్యులు మల్లికార్జున అన్నారు. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా బుధవారం మండల కేంద్రంలోని బీసీ కాలనీ, ఎస్సీ కాలనీలలో టీడీపీ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు కరపత్రా లను పంపిణీ చేసి, వైసీపీ మోసాలను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ హయాంలో నిత్యావసర వస్తువుల ధరలను పెంచి సామాన్య ప్రజలపై మోయలేని భారాన్ని మోపిందని విమర్శించారు. రాబోయే రోజుల్లో టీడీపీని ఆదరించి, చంద్రబాబును మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాలని కోరారు. టీడీపీ టౌన్ కార్యదర్శి ఆంజనేయ, నాయకులు ఆశ, అంజి, ఇమ్మానియేలు, సుధా కర్, జయపాల్, పురుషోత్తం, ఆదాము, నరసన్న తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధే జగన్మోహన్ రెడ్డి ధ్యేయం

విశాలాంధ్ర - సి.బెళగల్ : రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమే ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ధ్యేయమని కోడుమూరు శాసనసభ్యులు జరదొడ్డి సుధాకర్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని గుండ్రేవుల గ్రామంలో మండల స్థాయి అధికారులు, వైసీపీ నాయకులతో కలిసి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిం చారు. బుధవారం గుండ్రేవుల గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యేకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఎంపీపీ బొంతల మునెప్ప, గుండ్రేవుల గ్రామ సర్పంచ్ శ్రీనివాసరెడ్డి, కర్నూలు మార్కెట్ యార్డు డైరెక్టర్ ఎస్ఎంభాష, జడ్పిటిసి గిరి జోను,ఎంపీటీసీ వీరన్నగౌడ్, ఆకుల బసయ్య, ఎంపీడీవో ఏసీ రాముడు,హౌసింగ్ ఏఈ సుమంత్, ఆర్‌డబ్ల్యూ ఎస్ఏఈ గోనెనాయక్, ఏపిఎం వెంకట స్వామి,ఏపీఓలక్ష్మన్న,తదితర అధికారులు, వైయస్సార్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పరీక్ష ఫీజు కట్టించుకోవాలి

విశాలాంధ్ర - ఆదోని రూరల్ : ఇంటర్మీడియట్ కళాశాల ఫీజుతో సంబంధం లేకుండా ప్రతి విద్యార్థి చెల్లించే పరీక్ష ఫీజును ప్రతి కళాశాలలో కట్టించుకోవాలని బుధవారం ఆర్పిసి విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఆర్ట్స్ అండ్ సైన్సు కళాశాల ముందు నాయకులు ఆందోళన చేపట్టారు. సీమ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు బాలు,డివిజన్ అధ్యక్షురాలు వైష్ణవి మాట్లాడుతూ కరోనా కష్టకాలం నుంచి కరువు,వలసలతో మధ్యతరగతి పేద కుటుంబాల ప్రజలు ఆర్థికంగా అల్లాడుతున్నరని, చదువుకోవాలని ఆసక్తి ఉన్న విద్యార్థులు అభ్యసించడానికి వస్తే ఫీజుల పేరుతో కళాశాల యాజమాన్యాలు విద్యార్థులను వేధిస్తున్నారనీ ఆవేధన వ్యక్తం చేశారు.ఆర్ట్స్ అండ్ సైన్సు కళాశాల లో 800మంది మహిలా విద్యార్థులకు మూడు బాత్రూములు ఉండడమనేది సిగ్గు చేటన్నారు. డివిజన్ కార్యదర్శివీర,గౌరవఅధ్యక్షురాలుపుష్ప,సహాయకార్యదర్శులుపులి,నికితనాయకులు ప్రవీణ్, వినోద్,ఉదయ్,రాజు,మహేష్,ఉపేంద్ర,సూర్య,ముని,అశోక్,సేక్షవాలి,కృషావేణి,సుజాతపాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధి పై ప్రణాళికలు సిద్ధం చేయండి

విశాలాంధ్ర-కృష్ణగిరి : గ్రామాల అభివృద్ధి పై ప్రణాళికలు సిద్ధం చేయాలని ఎంపీడీవో మోహన్ కుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రమైన క్రిష్ణగిరి ఎంపీడీవో కార్యాల యంలో నాలుగు రోజులపాటు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్ర మాన్ని ఉద్దేశించి ఎంపీడీవో మాట్లాడుతూ 2022-23 సంవత్సరానికి గ్రామాల అభివృద్ధి లక్ష్యసాధనకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆయన అన్నారు. గ్రామాభివృద్ధికి ప్రధానంగా త్రాగునీరు, డ్రైనేజీ, వీధిలైట్లు, సిసి రోడ్లు తదితర వాటిపై ప్రణాళికలు సిద్ధం చేయాల్సి ఉందన్నారు. సూపరింటెంట్ రామస్వామి పంచాయతీ కార్యదర్శులు చంద్రకళ, అనూష, కరీమున్నిసా ,సుమిత్ర, మంజుల, అంగన్వాడి కార్యకర్తలు, ఎంపిటిసిలు, గ్రామ సచివాలయ ఉద్యోగులు తదితరులు హాజరయ్యారు.

8వ వార్డులో రాష్ట్రానికి ఇదేం ఖర్మ కార్యక్రమం

విశాలాంధ్ర - కర్నూల్ సిటీ : నగరంలోని 8వ వార్డులో కార్పొరేటర్ కురువ పరమేష్ ఆధ్వర్యంలో బుధవారం రాష్ట్రానికి ఇదేం ఖర్మ కార్యక్రమాన్ని నిర్వహించారు. వార్డులో ప్రతి ఇంటికి తిరిగి ప్రభుత్వ హయాంలో ప్రజల ఎదుర్కొంటున్న ఇబ్బందులను కార్పొరేటర్ అడిగి తెలుసుకున్నారు. కురువ పరమేశ్ మాట్లాడుతూ గ్యాస్ బిల్, కరెంటుబిల్, చెత్తపన్ను,హౌస్ టాక్స్, నిత్యావసర సరుకులు ధరలు విపరీతంగా పెరిగా యన్నారు. ఇసుక రేటు కర్నూలులో గతంలో 1000/-రూపాయలకు దొరికేదని, ఇపుడు 5500/-రూపాయలకు ఇసుక ధర పెరిగి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, మరోవైపు పనులు లేక బేల్దారులుఅవస్థలు పడుతున్నారన్నారు.రాష్ట్రం అధోగతి పాల అయిందన్నారు. రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమని, వచ్చే ఎన్నికల్లో టిడిపికి ఓటు వేసి గెలిపించాలని ఆయన ప్రజలను అభ్యర్థించారు.

నేటి నుండి మండలంలో భూ సర్వే

విశాలాంధ్ర - మద్దికెర : మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో నేటి నుండి భూ సర్వే నిర్వహిస్తున్నట్లు ఇంచార్జ్ తాసిల్దార్ నాగరాజు తెలిపారు. బుధవారం మద్దికెరలోని తాసిల్దార్ కార్యాలయం నందు వీఆర్వోల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా గ్రామాల్లోని వీఆర్వోలు ఈ భూ సర్వేకు వస్తున్నారని వారికి సహకరించాలని కోరారు. అలాగే ఏఏ సర్వే నెంబర్లలో ఎవరెవరి భూములు ఉన్నాయో అధికారులు వచ్చినప్పుడు తెలియపరిస్తే అందుకు అనుగుణంగా భూ సర్వేను తయారు చేస్తారన్నారు. ఈ సమావేశంలో ఆయా గ్రామాల వీఆర్వోలు రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి స్పందన

విశాలాంధ్ర - ఆస్పరి : మండల కేంద్రంలోని స్థానిక మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణంలో సర్పంచ్ మూలింటి రాధమ్మ ఆధ్వర్యంలో మధు ఆస్పత్రి సౌజన్యంతో బుధవారం జరిగిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ముందుగా సర్పంచ్ మూలింటి రాధమ్మ, కేడీసీసీ డైరెక్టర్ మూలింటి రాఘవేంద్రల చేతుల మీదుగా ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో తెలియని జబ్బులతో బాధపడుతున్న వారికి ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ఎంతోగానో దోహదం చేస్తాయని కొనియాడారు. గ్రామపంచాయతీ ఎగ్జిక్యూటివ్ అధికారి రామాంజనేయులు, సచివాలయ ఉద్యోగులు, మధు హాస్పిటల్ మేనేజర్లు సునీల్ కుమార్, సిద్దు, ప్రజలు పాల్గొన్నారు.

వాల్మీకి బోయలను ఎస్టీ రిజర్వేషన్ పునరుద్ధరించాలి

విశాలాంధ్ర - ఆదోని రూరల్ : ఆంధ్ర,తెలంగాణ రాష్ట్రాలలో వాల్మీకి బోయలు అణచివేతకు గురవుతున్నారని,తక్షణమే ఇరు రాష్ట్రాలలో ఎస్టి రిజర్వేషన్ పునరుద్ధరణ కల్పించాలని టిడిపి ఆదోని నియోజకవర్గం మాజీ ఇంచార్జ్ గుడిసి కృష్ణమ్మ డిమాండ్ చేశారు. బుధవారం తెలంగాణ రాష్ట్రం,గద్వాల జిల్లా గువ్వలదిన్నె గ్రామంలో వాల్మీకి విగ్రహ ప్రతిష్టపనకు గ్రామస్తుల ఆహ్వానం మేరకు ఆమె అతిథిగా వెళ్లారు. సభనుద్దేశించి ఆమె మాట్లాడుతూ కొన్ని దశాబ్దాలుగా ఇరు రాష్ట్రాలలో సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా వివిధ రంగాల్లో వాల్మీకులు వెనుకబాటులో ఉన్నారని, అధికారంలో ఉన్న ముఖ్యమంత్రులు వాల్మీకి బోయల పట్ల నిమ్మకు నేరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. గువ్వలదిన్నే గ్రామ వాల్మీకి పెద్దలు ఈరన్న,నాగరాజు,ఆనంద్,వెంకటేష్, హనుమంతు, గోవిందు, రంగస్వామిమాజీఎంపీపీమురళి,గోవర్ధన్,మనోజ్,సాదిక్ వలి పాల్గొన్నారు.

మండలం సమస్యలతో కొట్టుమిట్టాడుతుంది

విశాలాంధ్ర - వెల్దుర్తి : మండలం అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతుందని మండల టిడిపి అధ్యక్షులు బలరాంగౌడ్ అన్నారు. బుధవారం వెల్దుర్తి పట్టణంలో పుర వీధుల గుండా

రాష్ట్రానికి ఇదేమి కర్మ అనే కార్యక్రమంలో భాగంగా సంద ర్శించారు. ప్రజలతో వారు మాట్లాడుతూ వైయస్సార్ పార్టీ వచ్చి మూ దున్నర సంవత్సరాలైనా వెల్దుర్తి ఏమి అభివృద్ధి చెందలేదని అధిగ ధరలతో ప్రజలు అల్లాడుతున్నారని అన్నారు వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం విజయం సాధిస్తుందని అన్నారు. చిన్న గోపాల్ గౌడ్,సుధాకర్ గౌడ్, వీరభద్రుడు, మెకానిక్ నారాయణ, మాజీ జడ్పిటిసి అజయ్, మండల టిడిపి నాయకులు పట్టణ నాయకులు పాల్గొన్నారు.

ఆటో కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర - పత్తికొండ : ఆటో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని సిఐటి "యు మండల అధ్యక్ష, కార్య దర్శులు జి.కాశీ విశ్వనాథ్, గోపాల్ డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఆవరణంలో ఏర్పాటు చేసిన ఆటో యూనియన్ కార్మికుల సమావేశం

లో వారు మాట్లాడుతూ ఆటో కార్మికుల పై అనవసరమైన జరి మానాలు విధించడం తగదని, పెండింగ్‌లో ఉన్న ఈ చలానాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

నూతన కమిటీ ఎన్నిక :- ఆటో యూనియన్ నూతన కమిటీ అధ్యక్షులుగా శ్రీరాములు, ఉపాధ్యక్షులుగా మల్లికార్జున, రామంజి, కార్యదర్శిగా మాలింగా, సహాయ కార్యదర్శిగా రసూల్, కోశాధికారిగా శ్రీకాంత్ తో పాటు 16 మంది కౌన్సిల్ సభ్యులను ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు.

పెండింగ్ చలానాలను చెల్లించాలి

విశాలాంధ్ర - వెల్దుర్తి : వెల్దుర్తి మండలం మోటార్ వాహనదారులు నాయకులు పోలీసు వారి హెచ్చరికలకు వాహనాలపై పెండింగ్లో ఉన్న చలానాలను మీసేవ కేంద్రమునందు చెల్లించి రసీదులు పొందాలని తనిఖీలు చేపట్టినప్పుడు రసీదులను చూపించాలని ఎస్సై రామ్మోహన్ రెడ్డి అన్నారు. బుధవారం తహసిల్దార్ కార్యాలయం ఎదుట 44వ జాతీయ రహదారి ఆంజనేయ స్వామి సమీపాన తనిఖీలను చేపట్టారు.